మన

భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శుక్రవారం 2 అక్టోబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2

వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

వయోవృద్ధుల హక్కులు, ఆత్మగౌరవం, ఆరోగ్య భద్రతతో పాటు వారి సంక్షేమానికి జిల్లా యంత్రాంగం, ప్రభుత్వ వ్యవస్థలు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. గురువారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజ నిర్మాణంలో, జిల్లా అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ల పాత్ర ఎంతో ప్రాధాన్యమైనదని కొనియాడారు. కుటుంబం అంటే కేవలం రక్తసంబంధీకులే కాకుండా స్నేహ బంధాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. చిన్నతనం నుంచి చదువు, ఉద్యోగం, పెళ్లిళ్లు, పిల్లల పెంపకం వంటి బాధ్యతలన్నీ నెరవేర్చిన తర్వాత, విశ్రాంతి సమయంలో మళ్లీ ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు గురికాకూడదన్నారు. మీ సంతోషం ఎక్కడ ఉందో గ్రహించి, అక్కడ సమయం గడపాలని. మన ఆలోచనలే మన సంతోషానికి మూలం, సమాజంలోని అందరినీ మన కుటుంబ సభ్యుల్లా భావించినప్పుడే మానసిక విశాలత పెరుగుతుందని పేర్కొన్నారు.

-క్రమబద్ధమైన దినచర్య -- శారీరక ఆరోగ్యం

వయోవృద్ధులు ప్రతిరోజూ ఒక స్పష్టమైన ప్రణాళికతో సమయం గడపాలని సూచించారు. ఉదయాన్నే నడక, వార్తాపత్రికలు, పుస్తకాలు చదవడం, దైవచింతన, స్నేహితులతో సరదాగా మాట్లాడడం వంటి అలవాట్లను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కుటుంబ విషయాలపై కేవలం 10 శాతం మాత్రమే దృష్టి పెట్టి, మిగిలిన 90 శాతం సమయాన్ని మీ సొంత ఆలోచనలు, ఆరోగ్యం, ఆనందం కోసం కేటాయించాలని, మీ జీవిత అనుభవాలను, మంచి మాటలను కొత్త తరానికి పంచాలన్నారు.

-తల్లిదండ్రుల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు

ఉద్యోగులైన పిల్లలు తమ వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకునేందుకు "తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ అండ్ మ్యాండేటరీ పేరెంటల్ సపోర్ట్ యాక్ట్" అందుబాటులో ఉందని తెలిపారు. బాధిత తల్లిదండ్రులు కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకుంటే, పిల్లల జీతం నుంచి నిర్దేశిత మెయింటెనెన్స్ మొత్తాన్ని కట్ చేసి నేరుగా తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతాలో జమ చేసే అధికారం కలెక్టర్‌కు ఉంటుందని స్పష్టం చేశారు. దీనితో పాటు 'పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్' కూడా అమలులో ఉందని వివరించారు.

-ఉచిత వైద్యం, ప్రత్యేక ఆరోగ్య సేవలు

జిల్లాలోని ప్రతి బీపీ, షుగర్ బాధితుడి సమాచారం పీహెచ్‌సీల వారీగా ప్రభుత్వం వద్ద నమోదై ఉందని, బాధితులకు క్రమం తప్పకుండా ఉచితంగా మందులు అందిస్తున్నామని తెలిపారు. కంటి, మోకాళ్ల ఆపరేషన్లతో పాటు అవసరమైన చోట ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందన్నారు. సూర్యాపేటలో రెడ్‌క్రాస్ సౌజన్యంతో నడుస్తున్న డే కేర్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. నేటి తరం ప్రగతి వయోవృద్ధులు వేసిన పునాదులపైనే నిలబడి ఉందన్న కలెక్టర్, సీనియర్ సిటిజన్లకు అవసరమైన రేషన్ కార్డులు, ఇతర స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు పంచాయతీ, మున్సిపల్ యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి. రామారావు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ బి హరి సింగ్, డిఆర్డిఓ సన్యాసి డిడబ్ల్యు నరసింహా రావు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు సీనియర్ సిటిజన్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

లైబ్రరీలు విద్యార్థుల జ్ఞాన భాండాగారాలు

భానుపురి /సూర్యాపేట టౌన్

లైబ్రరీలు విద్యార్థుల జ్ఞాన భాండాగారాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు కే. అనుష, రవితేజ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లాలోని గ్రంథాలయాలకు గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం సుమారు రూ.5 లక్షల విలువైన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. అందుబాటులో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకుని అభ్యర్థులు క్రమపద్ధతిలో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. గ్రంథాలయాల్లో అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రెటరీ బి రామచంద్రనాయక్, గ్రంథాలయ స్టాప్ ఎం రంగారావు, నిర్మల, సృజన, భవాని తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానంతో పరిశుభ్రతకు బాటలు

భానుపురి /సూర్యాపేట టౌన్

శ్రమదానంతో పరిశుభ్రతకు బాటలు వేయవచ్చని మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 18వ వార్డులో తొలిసారిగా కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజలు స్వచ్ఛత కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సూచించారు. వార్డుల్లో శ్రమదానం వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో పారిశుధ్యంపై మరింత అవగాహన పెరుగుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వార్డులను తీర్చిదిద్దవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాధి, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ యాదగిరి, మాజీ కౌన్సిలర్లు మాలోత్ కమల చంద్రు నాయక్, నిమ్మల వెంకన్న, జలగం వెంకన్న పొడపంగి సైదులు మామిడి హుస్సేన్ ధరావత్ నిఖిల్ బాణాల శీను మెరుగు రమేష్ నాయుడు, చిట్యాల ఎల్లయ్య ఆర్పీలు ప్రభావతి శైలేంద్ర నాగమణి కవిత వార్డ్ ఆఫీసర్ నాగార్జున, వార్డు జవాన్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ మొత్తం సోలార్ మయమే

భానుపురి /సూర్యాపేట టౌన్

భవిష్యత్‌లో విద్యుత్ అవసరాలను తీర్చడంలో సోలార్ విద్యుత్ కీలక పాత్ర పోషించనుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విజయ కాలనీ సమీపంలో మా సోలార్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సౌర విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు సోలార్ విద్యుత్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. నూతనంగా ప్రారంభించిన సోలార్ షాపు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జానయ్య, శ్రీను, నిర్వాహకులు భూతం వంశీ, రామసాని రవితేజ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ బండారు రాజాకు ఘన సన్మానం



భానుపురి /సూర్యాపేట టౌన్

ఇటీవల రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన బండారు రాజాను గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయతగా పలకరిస్తూ అందరితోటి అజ్ఞాతశత్రువుగా పేరు సంపాదించుకున్న బండారు రాజా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎంతోమంది కి రక్తము సరిపోక ప్రాణాలు కోల్పోతుంటారని, రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఎల్లవేళలా రక్తము అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని తెలిపారు. వీరి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు రజాక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షము, నాయకులు గుజ్జ యుగేందర్, గాలి సాయి, కొండపల్లి సాగర్ రెడ్డి, మీలా వంశీ, వాంకుడోత్ వెంకన్న, మద్దెల వీరస్వామి, అమరవాది శ్రవణ్ , కొల్లూరు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ లు సమస్యల పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు తరలిరావాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ జే యు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం చేపట్టే ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు హాజరై జయప్రదం చేయాలని టియు డబ్ల్యూజె, ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో గురువారం టి యు డబ్ల్యూజె ఐజెయు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై గాంధీ జయంతి సందర్భంగా ఎంజి రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన అనంతరం కొత్త

బస్టాండ్ వద్ద వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. తదుపరి సూర్యాపేట జిల్లా కలెక్టర్కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరుగుతుం దన్నారు. ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉంటూ, అక్షరమే ఆయుధంగా జీవనాన్ని కొనసాగిస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వహిస్తున్నాయని ఆరోపించారు. వృత్తిపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, బస్సు పాస్ లో రాయితీలో కూడా కూడా వన్ బై థర్డ్ కాకుండా 50% బస్సు చార్జీలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటరీ వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ వ్యవస్థగా పరిగణించే జర్నలిజం రంగానికి రక్షణ లేకుండా పోయిందని, జర్నలిస్టుల హక్కుల రక్షణకై జర్నలిస్టులపై దాడులు నియంత్రించే విధంగా ప్రత్యేక చట్టం తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

దామన్న ఆశయాలే మా బాట.. కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

భానుపురి/సూర్యాపేట టౌన్

మాజీ మంత్రివర్యులు స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ, స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డితో తనకు 40 సంవత్స రాలకు పైగా అనుబంధం ఉందని తెలిపారు. దామన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకుఏ కష్టం వచ్చినా దామన్న ముందుండి అండగా నిలిచేవారని, తన రాజకీయ జీవితంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా తీర్చిదిద్దారని కొనియాడారు. దామోదర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపే తం చేయడానికి తన వంతు కృషి చేస్తానని వేణారెడ్డి పేర్కొన్నారు.

దామన్న ఆశయాలే మా బాట.. కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

భానుపురి/సూర్యాపేట టౌన్

మాజీ మంత్రివర్యులు స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ, స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డితో తనకు 40 సంవత్స రాలకు పైగా అనుబంధం ఉందని తెలిపారు. దామన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా దామన్న ముందుండి అండగా నిలిచేవారని, తన రాజకీయ జీవితంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా తీర్చిదిద్దారని కొనియాడారు. దామోదర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని వేణారెడ్డి పేర్కొన్నారు.

బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

బుల్లెట్ ట్రైన్ సాధనే ధ్యేయంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఉద్యమాలలో సూర్యాపేటకు సంబంధించిన అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి కిషన్ అన్నారు.బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్ వద్ద కొనసాగుతున్న దీక్ష గురువారం నాటికి 49వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు ఆయన సంఘీభావం తెలిపి అనంతరం దీక్షలో కూర్చున్న తర్వాత సాయంత్రం దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ. అన్ని పార్టీల రాజకీయ నాయకులు సూర్యాపేట అభివృద్ధికి కదలి రావాలని పిలుపు నిచ్చారు. మొదటి అలైన్మెంట్ కొనసాగించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ దీక్షలో కమిటీ సభ్యులు పలు సంఘాల నాయకులు కూర్చున్నారు.

కౌన్సిలర్ కుంభం రాజేందర్ ను పరామర్శించిన పటేల్

భానుపురి /సూర్యాపేట టౌన్

జిల్లా కేంద్రం 32 వ వార్డు కౌన్సిలర్ కుంభం రాజేందర్ అనారోగ్యానికి గురి కాగా గురువారం తెలంగాణ టూరిజం అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, కౌన్సిలర్ షేక్ జహీర్, నాయకులు గట్టు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్, రాజేష్,అరవింద రెడ్డి, జానీ బాయ్, రాజు నాయక్, ధర్మా, కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజాసేవకు ప్రతిరూపం దామన్న వర్ధంతి సందర్భంగా అన్న వితరణ

భానుపురి/సూర్యాపేట టౌన్

దివంగత నాయకులు, మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ఫ్లైఓవర్ వద్ద కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు గార్ల ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది హాజరై ప్రజలకు అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దామోదర్ రెడ్డి ప్రజల కోసం జీవితాంతం పనిచేసిన ప్రజానాయకుడని, పేదలు--బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.

చెంచల శ్రీనివాస్ దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ కౌన్సిలర్ కీ.శే. చెంచల శ్రీనివాస్ దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది హాజర్రై, చెంచల శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను, ప్రజల

తోఆయనకు ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు.

అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం 4 మహాసభల కరపత్రం ఆవిష్కరణ

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేటలో జరగనున్న అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం నాలుగో మహాసభల కరపత్రాన్ని ఆహ్వాన సంఘం అధ్యక్షులు చామల అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, హింస, ఆయుధ పోటీకి వ్యతిరేకంగా ప్రజల్లో శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. యుద్ధాల వల్ల ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రపంచ శాంతి కోసం ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. నాలుగో మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వం కోసం జరిగే ఈ మహాసభలను

జయ ప్రదం చేయాలని చామల అశోక్ కుమార్ పిలుపునిచ్చారు.

పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

భానుపురి/కట్టంగూర్, :

మండల కేంద్రంలోని 11, 12 వార్డులలో తలెత్తుతున్న తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులను సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ గురువారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామంలోని సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు తగ్గి, బోరు మోటార్ల నుంచి నీటి ప్రవాహం కొంతమేర తగ్గిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు పరిస్థితిని అర్థం చేసుకుని తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. నల్లాలకు తప్పనిసరిగా మూతలు బిగించుకోవాలని, ఇంటి పన్నులు, ట్యాంకులు నిండిన తర్వాత నీటిని వృథా చేయకుండా గ్రామ పంచాయతీ కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ

పంచా యతీ కార్యదర్శి శ్రావణ్, వార్డు సభ్యులు కానుగు శ్రీను, మైనం ఉమా అంబేద్కర్, ఏనుగు సైదులు, శ్రీరామ్ సంధ్య వీరేష్, ఐతగోని సైదామ్మ, ఏకుల సుజాత సైదులు, మాజీ వార్డు మెంబర్ ఊట్కూరు శ్రీను, కట్టంగూర్ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు మాదగోని సురేందర్ గౌడ్, ఊట్కూరు నరేష్, ఊట్కూరు సైదులు, మేడి నాగరాజు, జానీ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గాంధీ జయంతి వేడుకలు

భానుపురి/కట్టంగూర్, :

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు సుంకర బోయిన వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గంలో పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించు కొని పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ ముఖ్య శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.